# శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం

## అడ్మిన్  ఆఫీసు , ములుగు (గ్రామం & మండలం), సిద్దిపేట్ జిల్లా – తెలంగాణ

# తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి వాతావరణ ఆధారిత ఉద్యాన సలహాలు

## 21-05-2026 నుండి 27-05-2026

**గత రెండు రోజుల వాతావరణం**

రాష్ట్రంలో గత రెండు రోజులుగా వాతావరణం పొడిగా కొనసాగింది. గరిష్ట ఉష్ణోగ్రతలు 36 నుండి 38 డిగ్రీల సెల్సియస్, కనిష్ట ఉష్ణోగ్రతలు 38 నుండి 41 డిగ్రీల సెల్సియస్ గాను నమోదయ్యాయి.

**వచ్చే ఐదు రోజుల వాతావరణ సూచన**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం పగటి ఉష్ణోగ్రతలు 36 నుండి 42 డిగ్రీల సెల్సియస్ మధ్య రాత్రి ఉష్ణోగ్రతలు 25 నుండి 29 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**కూరగాయలు**

- తీవ్రమైన ఎండ నుండి మొక్కలను రక్షించడానికి 50% షేడ్‌నెట్ లేదా కొబ్బరి ఆకులు/అగ్రో షేడ్‌తో తాత్కాలిక నీడను ఏర్పాటు చేయాలి.
- ఉదయం లేదా సాయంత్రం సమయంలో అవసరానికి అనుగుణంగా నీరు పెట్టాలి.
- అకస్మాత్తుగా వర్షాలు మరియు గాలివానలు వచ్చే అవకాశం ఉంది. కావున అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి.
- అధిక ఉష్ణోగ్రతల సమయంలో అధిక మోతాదులో నత్రజని ఎరువులను వేయకూడదు. అవసరమైతే నీటిలో కరిగే ఎరువులను తేలికపాటి ఆకుల పిచికారీ రూపంలో ఉపయోగించాలి.
- ఎకరాకు 20 పసుపు + 20 నీలం జిగురు అట్టలు ఏర్పాటు చేసి వైరస్ తెగుళ్లను వ్యాప్తి చేసే తెల్లదోమ, తామర పురుగులను నియంత్రించాలి.
- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులను మరియు వైరస్ తెగుళ్ల వాహకాలను నివారించడానికి ఇమిడాక్లోప్రిడ్ @ 0.3 మి.లీ/లీ లేదా ఫిప్రోనిల్ @ 2 మి.లీ/లీ నీటిలో కలిపి పిచికారీ చేయాలి
- కాయ తొలిచె పురుగులు మరియు పాము పొడ నియంత్రణకు ఫ్లుబెండియమైడ్ + థియాక్లోప్రిడ్ @ 0.5 మి.లీ/లీ లేదా స్పినోసాడ్ @ 0.3 మి.లీ/లీ నీటిలో కలిపి పిచికారీ చేయాలి
- అధిక ఉష్ణోగ్రతలలో వేప నూనె లేదా సేంద్రీయ మందులు ఉపయోగించడం మంచిది.
- టమాటా & మిర్చి: ఆకు ముడత తెగులు వ్యాప్తి చేసే పురుగులు (తెల్ల దోమ, తామర పురుగులు) పై నిరంతరం పరిశీలన చేయాలి.

  * బెండకాయ: కొత్త పూత మరియు కాయల ఏర్పాటును ప్రోత్సహించేందుకు క్రమం తప్పకుండా కోతలు చేపట్టాలి.

  * తీగ జాతి కూరగాయలు: కాయలు పగిలిపోవడం మరియు చేదు రుచిని తగ్గించేందుకు సమయానికి నీటిపారుదల చేపట్టాలి, నేల తేమలో ఆకస్మిక మార్పులు రాకుండా చూడాలి.

* ఆకుకూరలు: మృదువైన పెరుగుదల కోసం తగిన నీటిపారుదల చేపట్టాలి, చల్లటి సమయాలలో కోతలు చేపట్టాలి.

- **మిరప పంట కోత అనంతరం వేసవి సూచనలు**

  - ఎండిన, వైరస్ మరియు వ్యాధిగ్రస్తమైన మిరప మొక్కలను పొలం నుండి తొలగించి నాశనం చేయాలి.
  - నేలలోని పురుగులు మరియు వ్యాధికారకాలను ఎండకు బయటపెట్టేందుకు లోతైన వేసవి దుక్కి చేయాలి.
  - పంట అవశేషాలు మరియు కలుపు మొక్కలను తొలగించి, అదే పొలంలో వరుసగా మిరప సాగు చేయకుండా చూడాలి.
  - నేల ఆరోగ్యం మెరుగుపడేందుకు భూమి సిద్ధం సమయంలో బాగా కుళ్లిన పశువుల ఎరువుకంపోస్ట్ / .మరియు వేపపిండి వేయాలి.
  - డ్రిప్ వ్యవస్థను శుభ్రపరచి మరమ్మతులు చేయాలి మరియు తదుపరి పంటకు ముందు నేల పరీక్ష చేయించాలి.

పండ్లు

- **మామిడి**

  - బాగా తయారైన లేత ఆకుపచ్చ రంగు కల్గిన పండ్లను మాత్రమే కోయాలి.
  - ఉష్ణోగ్రత తక్కువగా ఉండే ఉదయం లేదా సాయంత్రం సమయంలో కాయలను కోయాలి.
  - కాయలను 6 నుండి 7 సెంటీ మీటర్ల కాడతో కోయవలెను. భూమికి దగ్గరగా వున్న కాయలను 2-3 సెంటీ మీటర్ల కాడతో కోయాలి. తద్వారా సొన స్రవించుట వల్ల హాని జరగకుండా కాయ కాడ కనీసం 2 సెం.మీ. పొడవు ఉండేలా చూడాలి.
  - కోసిన పండ్లలో సొన తొలగించి, ప్రీ-కూలింగ్ చేయాలి, ఈ సమయంలో కాయల పైన చిన్న మచ్చగాని లేదా చిన్నదెబ్బ గాని తగిలిన యెడల అవి నిరాకరించబడతాయి.
  - సరాసరి 300-350 గ్రాములు తూగిన కాయలను గ్రేడింగ్ చేసి ఎన్నుకోవాలి.

- **జామ** - టీ దోమ మరియు కాంకర్ యొక్క సంక్లిష్ట లక్షణాలు గమనించినట్లయితే, దెబ్బతిన్న పండ్లను సేకరించి నాశనం చేయాలి మరియు తరువాత ల్యామ్డాసైహాలోత్రిన్ @ 0.5-1.0 మి.లీ/లీటరు + (కార్బెండజిమ్ + మాంకోజెబ్)@ 2 గ్రా/లీ చొప్పున పిచికారీ చేయాలి.
- **కమలంపండు** - వేసవిలో అధిక ఉష్ణోగ్రతల నుండి మొక్కలను కాపాడడానికి చైనాక్లే (కయోలిన్) ను 25 కేజీలు 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరా పొలంలో పిచికారీ చేయాలి.

- **నిమ్మమరియు బత్తాయి**
    - నిమ్మ మరియు బత్తాయి తోటలలో కాయ రాలకుండా నివారించడానికి మరియు కాయ చక్కగా పెరగడానికి నేలలో తగినంత తేమను కాపాడుకోవాలి.
    - అంబేబహార్ (జూలై-ఆగస్టు) పంట కోసం నిమ్మ మరియు బత్తాయిలో కాయ పెరుగుదలను మెరుగుపరచడానికి పొటాషియం నైట్రేట్ @ 10 g/l మరియుసిట్రస్స్పెషల్ @ 5 g/l నీటికి కలిపి పిచికారీ చేయాలి.
    - బత్తాయిలో మంగు ముందుస్తు నివారణకు, కాయ ఎదుగుదల దశలో ఓమైట్ (2 ml/l) లేదా డైకోఫాల్ (5 ml/l) లేదా ఫాసలోన్ (3 ml/l) పిచికారీచేయాలి.

- **నేరేడు** - మే నెలలో పంటకు తగినంత నీటిపారుదల అందించడం వల్ల పండ్ల నాణ్యత మరియు పరిమాణం మెరుగుపడుతుంది.

**ఔషధ మరియు సుగంధ మొక్కలు**

- **పసుపు**
    - 10టన్నుల నల్లమట్టి, 8-10 టన్నుల పశువుల ఎరువు, 200 కేజీల వేప పిండి, 150కేజీల సూపర్ఫాస్ఫేట్, 25 మ్యురేట్అఫ్పోటాష్లను చివరి దుక్కిలో వేసుకుని కలియ దున్నాలి.
    - బోదె పద్ధతిలో వేసుకున్నట్లైతే బోదెలను మరియు బెడ్ పద్ధతిలో వేసుకున్నట్లైతే బెడ్లను మే చివరి వారంలో సిద్ధంచేసుకోవాలి.
- **అల్లం** - 8-10 టన్నుల పశువుల ఎరువు, 150 కేజీల సూపర్ఫాస్ఫేట్లను చివరి దుక్కిలో వేసుకుని కలియదున్నాలి. బోదె పద్ధతిలో వేసుకున్నట్లైతే బోదెలను మరియు బెడ్ పద్ధతిలో వేసుకున్నట్లైతే బెడ్లను మే మొదటి వారంలో సిద్ధంచేసుకోవాలి.
- **అలొవెరా** - ప్రతి కోత తరువాత ఆకులు తిరిగి పునరుత్పత్తి అవుతాయి. లేదా కొత్తగా నాటుకోవడం కోసం సక్కర్లను 0.1% కార్బెండాజిమ్ ద్రావణంలో 5 నిమిషాల పాటు ముంచి, తరువాత పొలంలో నాటాలి. ఒక హెక్టారు భూమిలో నాటడానికి సుమారు 10,000 సక్కర్లు అవసరం అవుతాయి. పంటకు క్రమం తప్పకుండా నీటిపారుదల అందించాలి.
- **అశ్వగంధ** - తక్కువ మొక్కలను తొలగించే థిన్నింగ్ ప్రక్రియను 60 x 60 సెం.మీ లేదా 60 x 45 సెం.మీ దూరం పాటిస్తూ కొనసాగించాలి. క్రమం తప్పకుండా నీటిపారుదల మరియు కలుపు నివారణ చేపట్టాలి.

- **లెమన్‌గ్రాస్** - కలుపు మొక్కల పెరుగుదలను అరికట్టడానికి కోత అనంతరం 15–20 రోజుల తర్వాత ఒకసారి కలుపు తొలగింపు మరియు గుంటక పని చేపట్టాలి.
- **జెరానియం** - పంట కోత చేపట్టాలి.
- **పుదీనా** - పంట ప్రారంభ దశల్లో క్రమం తప్పకుండా నీటిపారుదల, కలుపు తొలగింపు మరియు గోతులు చేయడం నిర్దిష్ట వ్యవధుల్లో చేయాలి. కలుపు మొక్కల నియంత్రణ కోసం మొలకెత్తిన తరువాత పెండిమెథలిన్‌ను హెక్టారుకు 1 కిలో చొప్పున పిచికారీ చేయాలి.
- **తులసి** - పంట కోత చేపట్టాలి. అయితే, కోతకు ముందు నీటిపారుదలను నిలిపివేయాలి.
- **ధనియాలు**
    - విత్తిన ధనియాల పంటకు ఎండల తీవ్రత నుండి రక్షణ కోసం క్రమం తప్పకుండా తేలికపాటి నీటి తడులు ఇవ్వండి.
    - పంట కోత తర్వాత 2-3 రోజులు ఆరబెట్టి, ఆపై నూర్పిడి మరియు శుభ్రం చేసిన విత్తనాలను గన్నీ సంచులలో భద్రపరచండి.
- **మెంతులు** - కోత కోసిన తర్వాత, ఆ మొక్కలను పొలంలోనే 2 నుండి 3 రోజుల పాటు ఆరబెట్టాలి.
- **ఆయిల్ పామ్**
    - పెరిగిన ఆయిల్ పామ్తోటల్లో ప్రతి మొక్కకు రోజుకు160–200 లీటర్ల నీరు ఇవ్వాలి,
    - తోటల్లో నెలకు ఒకసారి ఫర్టిగేషన్‌గా ప్రతి ఎకరానికి యూరియా 5 కిలోలు, డి.ఏ.పీ 3 కిలోలు, ఎం.ఓ.పీ 5కిలోలు, మెగ్నీషియం సల్ఫేట్ 1.2 కిలోలు మరియు బోరాక్స్240 గ్రాములు డ్రిప్ ద్వారా ఇవ్వాలి.
    - కొత్తగా నాటిన తోటలలో మొవ్వ కుళ్లు తెగులు పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఒక వేళ ఈ తెగులు లక్షణాలు కనిపిస్తే, తోటలోని అన్నిచెట్ల మొవ్వభాగం తడిచేలా300 మి.లీ నీటిలో3 గ్రాముల క్లోరోతాలోనిల్ (కవచ్) లేదా1 గ్రాముకార్బెండజిమ్ (బావిస్టిన్) కు2 గ్రాముల స్ట్రెప్టోమైసిన్సల్ఫేట్ (ప్లాంటామైసిన్) కలిపిన మిశ్రమంతో తడపాలి.

**పూలు**

**వర్షాకాలపు పూల పంటల కోసం పొలం తయారీ**

MB నాగలి, కల్టివేటర్ మరియు రోటోవేటర్‌లను ఉపయోగించి, నేల మెత్తగా తయారయ్యేలా పొలాన్ని చక్కగా సిద్ధం చేయాలి. ఆ తర్వాత, ప్రాథమిక ఎరువుగా (basal dose) హెక్టారుకు 8 టన్నుల బాగా చివికిన పశువుల ఎరువుతో పాటు, 1 కిలో 'ట్రైకోడెర్మా హార్జియానం'తో సుసంపన్నం చేసిన 40 కిలోల వేప పిండిని పొలంలో వేయాలి.

- **మల్లె** - మార్చి నుండి ఆగస్టు వరకు క్లిష్టమైన పుష్పించే కాలం. తగినంత నీరు అవసరం. నేల పరిస్థితిని బట్టి వారానికి కనీసం రెండుసార్లు పూర్తిగా నీరు పెట్టండి.
- **లిల్లి** - లిల్లి లో నిద్రాణ కాలం. పువ్వులను ప్రోత్సహించవద్దు. వర్షాకాలం ప్రారంభానికి ముందు ఎరువుల బేసల్ మోతాదు వేయండి. సిఫార్సు చేయబడిన ఎరువుల మోతాదులో (అంటే హెక్టారుకు 300:150:250 NPK) 25 శాతాన్ని, సాధారణ ఎరువులను ఉపయోగించి 'బేసల్ డోసు'గా వేయాలి. మిగిలిన 75%ను, నీటిలో కరిగే ఎరువుల ద్వారా ఫెర్టిగేషన్ పద్ధతిలో అందించాలి.